సాక్షి
కాకినాడ

ఆదివారం । 23 । ఏప్రిల్ । 2023




ఒకరికి కోవిడ్
కాకినాడ క్రైం: జిల్లాలో శనివారం ఒక వ్యక్తికి కోవిడ్ నిర్ధారణ అయింది. శుక్రవారం సేకరించిన 118 నమూనాలను పరీక్షించగా ఈ ఫలితం వెల్లడైంది.



వాడపల్లిలో భక్తజనవాహిని
కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శనివారం భక్తజన గోదారిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 50 వేల మంది భక్తులు భక్తులు ఆలయానికి తరలివచ్చారు

II లో

డెల్టాలకు నీరు విడుదల


ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 3,550 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 1,000, మధ్య డెల్టాకు 750, పశ్చిమ డెల్టాకు 1,800 క్యూసెక్కులు వదిలారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 18510 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తుని	రూ. 900/-	కాకినాడ సిటీ	రూ. 930/-
ప్రత్తిపాడు	రూ. 885/-	కాకినాడ రూరల్	రూ. 930/-
జగ్గంపేట	రూ. 885/-	పెద్దాపురం	రూ. 850/-
పిఠాపురం	రూ. 745/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

ఉపాధ్యాయుడు సస్పెన్షన్
జగ్గంపేట: పాఠశాలలోని విద్యార్థులతో ఇంటి పనులు చేయించుకుంటున్న జగ్గంపేట శివారు సీతానగరం ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం ఎంజే ఆనంద్‌బాబును జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేశారు. ఉపాధ్యాయుడు ఆనంద్‌బాబుపై వచ్చిన ఆరోపణలపై జగ్గంపేట మండల ఇన్‌చార్జి ఎంఈఓ కేహెచ్ నాయక్ నగరం గ్రామంలో శుక్రవారం విచారణ నిర్వహించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపారు. ఈ మేరకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఉపాధ్యాయుడు ఆనంద్‌బాబును సస్పెండ్ చేస్తూ డీఈఓ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ నాయక్ తెలిపారు.

తలుపులమ్మతల్లిని దర్శించిన హైకోర్టు జడ్జి



హైకోర్టు జడ్జి సుజాతకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈఓ విశ్వనాథరాజు

తుని రూరల్: లోవ దేవస్థానంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే తలుపులమ్మ అమ్మవారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి వి.సుజాత, జడ్జి ఏవీ శేషసాయి సతీమణి ఎ.దుర్గాంబ దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన వీరికి ఆలయ ఈఓ పెన్మెత్స విశ్వనాథరాజు ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పూజల అనంతరం జడ్జి సుజాత, దుర్గాంబలకు వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు. అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.బాల కోటేశ్వరరావు ఉన్నారు.

సత్యదేవుని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి
అన్నవరం: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీ సుజాత శనివారంరత్నగిరిపై సత్యేదేవుని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఆమెకు పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు. ఆలయ ఏఈఓ కృష్ణారావు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. జస్టిస సుజాత వెంట శంఖవరం ఆర్‌ఐ ప్రసాద్, పలువురు న్యాయాధికారులు ఉన్నారు. గుంటూరులోని శృంగేరీ విరూపాక్ష పీఠం స్వామీజీ కూడా శనివారం రత్నగిరిపై సత్యదేవుని దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి పండితులు ఘనంగా స్వాగతం పలికారు.

120 బైక్‌లు సీజ్
–పట్టుబడ్డ ట్రిపుల్ రైడర్లు, మైనర్లు



మైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

కాకినాడ క్రైం: కాకినాడ నగర పరిధిలో శనివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో ట్రిపుల్ రైడర్లు, మైనర్లు పట్టుబడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నవారి నుంచి 120 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ చైతన్యకృష్ణ బృందం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ట్రిపుల్ రైడర్లు, నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న చోదకులపై కేసులు నమోదు చేశారు. మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ఎస్పీ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులకూ కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఆపద వేళ అగ్నివీరులు

- అగ్నిప్రమాదాలు, విపత్తుల వేళ రక్షకులు
- అగ్నిమాపక సిబ్బంది సాహసోపేత సేవలు
- ఏడాదిలో 63 మందిని కాపాడిన వైనం
- అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా శాఖ పనితీరు ఆవిష్కరణ



భవనంపై అంతస్తులో అంటుకున్న మంటను అదుపు చేస్తున్న ఫైర్‌మన్ (ఫైల్)

కాకినాడ క్రైం: సమాజ భద్రత, రక్షణలో కీలకమైన అగ్నిమాపకశాఖ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. విపత్కర వేళలో కీలక భూమిక పోషిస్తోంది. నైపుణ్యమున్న సిబ్బంది ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తుంటే, అధునాతన పరికర సంపత్తి, క్షణాల్లో దూసికెళ్లివాలిపోయే వాహన సామర్థ్యం జిల్లా అగ్నిమాపక శాఖకు అదనపు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. అందుబాటులో ఉన్న వనరులన్నింటికీ సమర్థవంతంగా వినియోగించుకుంటున్న జిల్లా శాఖ ప్రమాదాల నివారణలో భరోసా ఇస్తోంది. ఎన్నో విపత్కర ఘట్టాలకు సుఖాంతం పలికింది. అగ్నిమాపక వారోత్సవాలు ముగిసిన నేపథ్యంలో జిల్లా అగ్నిమాపక శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



అపార్టుమెంట్లలో గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణపై గృహిణులకు అవగాహన కల్పిస్తూ..

ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య జిల్లా ఫైర్ అధికారి సారథ్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రణాళికా బద్ధంగా రోజుకో కొత్త కార్యక్రమాన్ని రూపొందించి మాక్ డ్రిల్ సహా అవగాహన కల్పించడంతో ప్రజల్లోనూ సానుకూల స్పందన లభించింది. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న గృహ సముదాయాలు, కర్మాగారాలు ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన మాక్‌డ్రిల్ ఎంతో ప్రయోజనకరంగా ఉందని నిర్వాసితులు, నిర్వాహకులు తెలిపారు. ఈ క్రమంలోనే కాకినాడలో ప్యారీ షుగర్ ఫ్యాక్టరీ సహా, ఎన్‌ఎఫ్‌సీఎల్, సెవన్ స్టార్ హాస్పిటల్, తునిలోని శ్రీనివాస ఇండస్ ఆసుపత్రి, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలతో పాటు పెద్దాపురం తదితర ప్రాంతాల్లో మాక్‌డ్రిల్‌లు నిర్వహించారు.

ఫైర్ ఎన్‌వోసీలు తప్పనిసరి...

అగ్నిప్రమాదాల నివారణకు జిల్లా శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి(ఏడీఎఫ్‌వో) ఏసుబాబు తెలిపారు. కొత్త నిర్మాణాలతో పాటు ఇప్పటికే కొనసాగుతున్న భవన సముదాయాలకు నిబంధనలు అనుసరించి తప్పకుండా ఫైర్ ఎన్‌వోసీలు తీసుకోవాలని ఆయన అన్నారు. శాఖాపరమైన నిబంధనలు వివరించారు. జనావాసాలైన భవన సముదాయాల ఎత్తు 18 మీటర్ల కంటే ఎక్కువ ఉంటే సదరు భవనాలకు అపార్టుమెంట్లు, హోటళ్లు ఈ పరిగణలోకి వస్తాయి. నాన్ రెసిడెన్షియల్ భవనాలైన విద్యాలయాలు, కర్మాగారాలు, ఆసుపత్రులు, కార్యాలయాలతో పాటు ఇతర సముదాయాలు 15 మీటర్లకు మించిన ఎత్తులో నిర్మాణం జరిగితే ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పకుండా తీసుకోవాలి. మందుగుండు సామగ్రి తయారీ కేంద్రాలు నిబంధనలు అనుసరించి జనావాసాలకు ఖచ్చితంగా 45 మీటర్ల దూరంలో ఉండాలి. 15 కిలోలకు మించి మందుగుండు నిల్వలకు అనుమతి లేదు.



బంగారపు ఏసుబాబు

కాకినాడ జిల్లా ఫైర్ అధికారి (డీఎఫ్‌వో)	– 9949991056
కాకినాడ సాలిపేట ఏడీఎఫ్‌వో	– 9963726854
కాకినాడ జగన్నాథపురం ఏడీఎఫ్‌వో	– 9963726902
పెద్దాపురం – ఏడీఎఫ్‌వో	– 9963726982
ప్రత్తిపాడు– ఎస్‌ఎఫ్‌వో	– 9963727769
జగ్గంపేట– ఎస్‌ఎఫ్‌వో	– 8886720987
పిఠాపురం– ఎస్‌ఎఫ్‌వో	– 9963727859
తుని– ఎస్‌ఎఫ్‌వో	– 9963727194



ఫ్యాక్టరీల్లో మంటలను అదుపు చేసే ప్రక్రియపై మాక్ డ్రిల్

63 మంది ప్రాణాలు కాపాడిన ధీరులు

కేవలం ఏడాది కాలంలో 63 మంది ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక సిబ్బంది ధీరులుగా జనం మన్ననలు పొందారు. వివిధ అగ్ని ప్రమాదాలు, విపత్తుల్లో చిక్కుకొని ప్రాణాపాయ స్థితికి చేరిన వారిలో దురదృష్టవశాత్తూ 28 మంది మరణించారు. 63 మందిని ఫైర్ సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారు. ప్రమాదాల నేపథ్యంలో రూ.6 కోట్ల ఆస్తి నష్టం సంభవించగా అందుకు మూడు రెట్ల పైన రూ.19 కోట్లకు పైగా ఆస్తుల్ని కాపాడారు. ప్రమాదాల్లో చిక్కుకున్న 35 మూగజీవాలను కాపాడి మూగ జీవాల రక్షణకు సైతం తమ ప్రాణాలను అడ్డు వేశారు.

కాల్ చేసిన నిమిషాల్లో...

కాల్ చేసిన నిమిషాల్లో స్థానిక ఫైర్ స్టేషన్ నుంచి సిబ్బంది ఫైర్ వాహనాల్లో ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఏడాది కాలంలో జిల్లాలో ఏడు ఫైర్ స్టేషన్లకు 557 కాల్స్ రాగా వాటిలో 441 ఫైర్ కాల్స్ మిగిలిన 116 వివిధ ప్రమాదాలకు సంబంధించి సహాయం కోరుతూ చేసిన రెస్క్యూ కాల్స్. అలాగే బాధితులు 101 డయల్ చేస్తే స్థానిక అగ్నిమాపక కేంద్రానికి కాల్ అనుసంధానం అవుతుంది. తక్షణమే సహాయం అందుతుంది. స్థానిక ఫైర్ స్టేషన్ల అధికారులకు నేరుగా కాల్ చేసి సహాయం కోరవచ్చు.

బహుముఖ బాధ్యతలు

అగ్నిమాపక శాఖ అంటే కేవలం అగ్నిప్రమాదాల నివారణకు మాత్రమే సమాయత్తమయ్యే యంత్రాంగంగా భావిస్తారు. అయితే బహుళ బాధ్యతల శాఖగా దీనికి పేరుంది. విపత్తులు నిర్వహణ ఈ శాఖ సిబ్బంది నిర్వర్తించే బాధ్యతల్లో మరో కీలక అంశం. వరదలు, భూకంపాలు, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, రోడ్డు ప్రమాద బాధితులను సంరక్షించడం, నీటి కుంటలు, ఇరుకులు, డ్రైనేజీలలో చిక్కుకున్న మూగ జీవాలను కాపాడటం, రెస్క్యూ ఈ శాఖ సిబ్బంది నిర్వర్తించే కీలక బాధ్యతలు. ఆయా ప్రమాదాల్లో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నిలువరించడం వీరి బాధ్యతలో ముఖ్యమైన అంశం.



కోనసీమ వరదల్లో వృద్ధురాలిని కాపాడుతున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)



కాకినాడలో ఓ ఎలక్ట్రికల్ బైక్‌ల షోరూంలో అగ్నిప్రమాదం సంభవిస్తే మంటలు అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)

వేసవిలో జాగ్రత్తలు
- వేసవి వేళ ఆరు బయట బహిరంగ మంటలు వేయకూడదు.
- ఎండ వేడి కారణంగా మరింత వేగంగా వ్యాప్తి చెందుతాయి.
- వ్యర్థాలకు నిప్పు పెట్టడం అగ్నిప్రమాదాలకు దారితీస్తుంది.
- గడ్డి వాములు ఎలక్ట్రికల్ తీగెల కింద ఏర్పాటు చేస్తున్నారు. వేసవి వేడికి వైర్ల నుంచి నిప్పు రవ్వలు చిమ్మి గడ్డివాములు అంటుకొనే ప్రమాదం ఉంది.
- ఈ మంటలు అత్యంత వేగంగా వ్యాపిస్తాయి.
- ఎండల్లో పెట్రోలు నింపిన వాహనాలను పార్కింగ్ చేయకూడదు. ప్రయాణాల్లో ఇంజిన్ వేడెక్కితే వాహనాన్ని ఆపాలి.
- ఏసీల వినియోగం ఎక్కువ. వాటిని నిరంతం పర్యవేక్షించుకోవాలి. డస్ట్ చేరితే అది మంటను అందుకుంటుంది. ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి.
- పాత వైరింగ్, సాకెట్‌లను మార్చుకోవాలి. ఇంట్లో వంట పూర్తి అయిన తర్వాత సిలిండర్‌ను ఆఫ్ చేయాలి.
- లీకేజీకి ఆస్కారం ఉంటే వేసవి వేడిమి ప్రమాదాలు సంభవించడానికి కారణం అవుతుంది.

మరో 52 మంది అవసరం



ఉన్న పరికరాలు, సిబ్బందితో సమర్థవంతమైన సేవలు అందించగలుగుతున్నాం. ఇప్పటికే 109 మంది సిబ్బంది జిల్లా శాఖ పరిధిలో సేవలందిస్తున్నారు. మరో 52 మంది సిబ్బందిని సమకూర్చాల్సిన అవసరం ఉంది. వీరిలో ఫైర్‌మెన్‌లు, డ్రైవర్లే అధికం. అందుకు ఇప్పటికే విన్నవించాం. రాష్ట్ర శాఖ నుంచి సానుకూల స్పందన లభించింది. త్వరలో భర్తీకి అవకాశం ఉంది. జనసాంద్రత, కర్మాగారాల ఉనికి, సముద్రతీర ప్రాంతాలు, నదీ తీరాలు, ముంపు గ్రామాల పరిధి కారణంగా విపత్తులకు ఈ జిల్లాలో ఆస్కారం ఎక్కువ, అనుకోని విపత్తులు వాటిల్లినపుడు తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనే నిష్ణాత బృందం ఎల్లపుడూ సిద్ధంగా ఉంది.

– నల్లి.సురేంద్ర ఆనంద్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి,

భక్తిశ్రద్ధలతో రంజాన్



కాకినాడ-పిఠాపురం రోడ్డులోని ఈద్గామైదానంలో రంజాన్ ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

కాకినాడ: జిల్లాలో ముస్లింలు శనివారం ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి ఈద్గాలన్నీ సందడిగా కనిపంచాయి. కొత్త దుస్తులు వేసుకుని చిన్నాపెద్దా అందరూ మసీదులకు చేరుకున్నారు. పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉన్నవారు లేనివారికి ఫిత్రా రూపంలో దానాలు ఇస్తూ కనిపించారు. నమాజ్‌కు వెళ్లే ముందు తప్పనిసరిగా ఈ దానం చేయాలనే ప్రబోధాన్ని అందరూ అనుసరించారు. షేర్‌కుర్మా సేవించి ముస్లింలందరూ ఈద్గాల బాట పట్టారు. చాలాచోట్ల సామూహిక ప్రార్థనలు చేశారు. జిల్లాకేంద్రం కాకినాడలో ఎక్కడ చూసినా ముస్లింలు ఉత్సాహంగా కనిపిస్తూ వేడుకలో పాలు పంచుకున్నారు. కంటికి సూర్మా పెట్టుకుని సుగంధ ద్రవ్యాలు దుస్తులపై చల్లుకున్నారు. ఇమామ్ చదివిన ఖురాన్‌ను భక్తి శ్రద్ధలతో విన్నారు. కాకినాడ-పిఠాపురం రోడ్డులోని ఈద్గామైదానం కిటకిటలాడింది. జామియా మసీదు ఇమామ్ అబ్దుల్‌రజాక్ రిద్వి ఈద్ ప్రార్థనలు చేయించారు. కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కురసాల కన్నబాబు హాజరయ్యారు

అబ్బురపరిచే కొబ్బరి మామిడి



కొత్తపల్లి: ఘుమ ఘుమలాడేమామిడి సువాసన..చూడగానే ఆకట్టుకునే రూపం..అబ్బో ఇది ముమ్మాటికీ కొత్తపల్లి కొబ్బరి మామిడే. జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకుసైతం కొత్తపల్లి కొబ్బరి మామిడికి డిమాండు.పండు తినకమునుపే వాసనతోనే రుచిని చాటుకుంటుందని మామిడి రైతులు చెబుతారు. మార్కెట్‌లో రారాజులా ఠీవిగా దర్శనమిస్తూ ప్రజలను ఇట్టే ఆకట్టుకుంటుంది. మామిడి సీజను ప్రారంభం కావడంతో ఈ మామిడి తన ప్రత్యేక ఉనికిని ప్రదర్శిస్తోంది. పూర్తిగా పీచుతో ఉండడం దీని విశిష్టత. కొత్తపల్లి కొబ్బరి మామిడికి ప్రస్తుతం మార్కెట్లో అధిక ధర పలుకుతోంది. పరక(14) కాయలను సుమారుగా రూ.350 నుంచి 600 వరకూ విక్రయిస్తున్నట్లు మామిడి వ్యాపారులు చెబుతున్నారు.

THE FUTURE KIDS SCHOOL
Affiliated to The Council for The Indian School Certificate Examinations, New Delhi (A.P.104)
Rajamahendravaram | PRE KG to XII



Register, Win & Grab
100% Scholarship
Seminar
On Future Career Prospectives
Scholarship Test - 2023
MPC, BiPC, MEC, HEP & BEC
Eligibility: Outgoing Class10 - ICSE, CBSE & SSC Students
Exam Mode: Paper Based MCQ Test
April 30th 2023 (Sunday)
Timings 10.00 Am to 12.00 Noon, Venue: New Campus
For Early Registrations & Enquiry 7013861664
88-1-26, Kavalagoyya Road, Near ONGC Base Complex, Rajahmundry.
Ph: 0883-2466699, 94942 82299, 70138 61664, 94924 27799
www.thefuturekids.org futurekids.ap@gmail.com

క్లుప్తంగా

దధి సేవకు మంత్రి వేణు దంపతుల విరాళం


భీమేశ్వరుని దధి సేవకు విరాళం అందిస్తున్న మంత్రి వేణు కుటుంబ సభ్యులు

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి వారికి దధి సేవ (ఆవు పెరుగు నివేదన) నిమిత్తం రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వరలక్ష్మి దంపతులు శనివారం రూ.50 వేల విరాళం సమర్పించారు. మంత్రి వేణు దంపతుల, వారి పెద్ద కుమారుడు నరేన్, స్రవంతి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా స్వామి, అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని నంది మండపంలో వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈఓ పీటీవీవీ సత్యనారాయణమూర్తి (తారకేశ్వర రావు)కి విరాళం అందజేశారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి సూచనల మేరకు ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో సంక్రాంతి నాడు దధి సేవ ప్రారంభించారని మంత్రి వేణు చెప్పారు.

వీరేశ్వరునికి రథం సమకూర్చిన ఎమ్మెల్యే పొన్నాడ


వీరేశ్వరస్వామికి సమకూరిన నూతన రథం

ఐ.పోలవరం: మురమళ్ల శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారికి ముమ్మిడివరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ రథం సమకూర్చారు. సుమారు రూ.15 లక్షలు వెచ్చించి టేకు కలపతో 14 అడుగుల ఎత్తున అద్భుత శిల్పాలతో ఈ రథం సిద్ధమైంది. దీనిని స్థానికుడైన కొల్లేటి వీర వెంకట సత్యనారాయణ తయారు చేశారు. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున స్వామి వారిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన రథంపై ఇప్పటి వరకూ ఊరేగిస్తున్నారు. ఆలయ అర్చకుల విజ్ఞప్తి, ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ ప్రోద్బలంతో ఈసారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే పొన్నాడ నూతన రథాన్ని సమకూర్చారు. నూతన రథానికి ఈ నెల 25న ఆలయంలో సంప్రోక్షణ నిర్వహించనున్నారు. అనంతరం ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకూ జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా చివరి రోజున స్వామి, అమ్మవార్లకు నూతన రథంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

వాడపల్లిలో భక్తజనవాహిని

- వేంకటేశ్వరస్వామిని దర్శించిన 50 వేల మంది
- రూ.24.60 లక్షల ఆదాయం


స్వామి సన్నిధిలో భక్తజన కోలాహలం (అంతరచిత్రం) ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వర స్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శనివారం భక్తజనగోదారిగా మారింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పాటు ఏడు శనివారాల నోము ఆచరిస్తున్న భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. పావన గౌతమీ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ, భూ సమేతంగా కొలువుదీరిన స్వామివారిని దర్శించుకున్నారు. ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వివిధ రకాల పండ్లు, సుగంధభరిత పుష్ప మాలికలతో అర్చకులు అలంకరించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారి సన్నిధికి తరలివచ్చారు. వారికి ఇబ్బందులు లేకుండా, ప్రదక్షణలు చేసే భక్తులకు ఎండ దెబ్బ తగలకుండా చలువ పందిళ్లు, ప్రదక్షిణ మార్గంలో కార్పెట్ ఏర్పాటు చేశారు. భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సై సీహెచ్ సుధాకర్ ఆధ్వర్యాన పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యాన పర్యవేక్షించారు. వివిధ సేవలు, విరాళాల రూపంలో స్వామి వారికి రూ.24,60,078 ఆదాయం సమకూరిందని ఈవో సత్యనారాయణరాజు తెలిపారు.

వాడపల్లి వెంకన్నకు భూరి విరాళం

- నిత్యాన్నదాన సత్రం నిర్మాణానికి రూ.10 లక్షలు
- దాతను అభినందించిన ఎమ్మెల్యే, విప్ జగ్గిరెడ్డి


దాతలకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్మిస్తున్న నిత్యాన్నదాన సత్రానికి పీఆర్ఆర్ డెవలపర్స్ అధినేత పాతపాటి రామాంజనేయరాజు, లక్ష్మి దంపతులు శనివారం రూ.10 లక్షల విరాళం సమర్పించారు. వారు ఈ మొత్తాన్ని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజుకు అందజేశారు. స్వామి వారి సన్నిధిలో సుమారు రూ.5.50 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో స్థిరపడిన ఆత్రేయపురం వాసి, పీఆర్ఆర్ డెవలపర్స్ అధినేత రామాంజనేయరాజు తన వంతుగా ఈ విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పాతపాటి బ్రదర్స్ పుట్టిన ఊరిలో తమ వంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఆత్రేయపురంలో సుమారు రూ.2 కోట్లతో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారని చెప్పారు. ఆత్రేయపురంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా పాతపాటి బ్రదర్స్ ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. అన్నదాన సత్రం నిర్మాణానికి భూరి విరాళం సమర్పించిన రామాంజనేయరాజు, లక్ష్మి దంపతులకు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందించి, అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోచిరాజు బాబూరావు, బిల్డర్ ముదునూరి మురళీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

మహిళ అనుమానాస్పద మృతి

- ఈ నెల 15న అదృశ్యం
- వారం రోజులకు బావిలో శవమైన వైనం


పాము లక్ష్మి (పాతచిత్రం)

కొత్తపేట: అదృశ్యమైన ఓ మహిళ వారం రోజుల తరువాత బావిలో శవమై కనిపించింది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేట మండలం వానపల్లి శివారు ఇందిరా నగర్‌కు చెందిన పాము లక్ష్మి (34) జీవనోపాధి నిమిత్తం తన ఇంటి సమీపాన రోడ్డు పక్కన కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తోంది. ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద గాలించారు. ఎక్కడా ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో అడ్డ కాలువ సమీపంలోని బండారు గంగరాజుకు చెందిన కొబ్బరి తోటలో పంపుషెడ్డు వద్ద వ్యవసాయ బావి నుంచి దుర్గంధం రాసాగింది. ఆ తోటలో కూలి పని చేసుకునే వ్యక్తి ఆ బావిలో చూడగా మహిళ మృతదేహం కనిపించింది. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో వారితో పాటు అదృశ్యమైన పాము లక్ష్మి భర్త కాసు కూడా అక్కడకు చేరుకున్నారు. ఆ మృతదేహం తన భార్య లక్ష్మిదేనని కాసు గుర్తించాడు. మృతదేహాన్ని శనివారం ఉదయం బావి నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై వి.మణికుమార్ కేసు నమోదు చేశారు. రావులపాలెం సీఐ ఎస్.రజనీకుమార్ దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త కూలి పని చేసుకుంటూ ఉంటాడు. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

తల్లి మందలించిందని ఆత్మహత్య

కొత్తపేట: తల్లి మందలించిందనే మనస్తాపంతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతమిది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేట మండలం వానపల్లి నారాయణపురానికి చెందిన గనిశెట్టి సత్తిబాబు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె దుర్గాభవాని(26)కి అల్లవరం మండలం డి.రావులపాలెం గ్రామానికి చెందిన నల్లా సర్వముఖేష్‌కు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. సర్వముఖేష్ హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ రీత్యా ఆ దంపతులు అక్కడే ఉంటున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. ఒక శుభకార్యం నిమిత్తం భర్త, కుమారుడితో కలిసి భవాని ఈ నెల 9న పుట్టింటికి వచ్చింది. ఆ కార్యక్రమం అనంతరం భర్త హైదరాబాద్ వెళ్లిపోగా ఆమె పుట్టింట ఉంది. ఇదిలా ఉండగా కుమారుడు అల్లరి చేస్తున్నాడని భవాని కొట్టింది. మనవడిని ఎందుకు కొడతున్నావంటూ భవానీని తల్లి వెంకటలక్ష్మి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన భవాని శుక్రవారం రాత్రి గదిలోకి వెళ్లి చున్నీతో కిటికీకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వీఆర్‌ఓ ఇచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు శనివారం ఉదయం పంచనామా నిర్వహించారు. ఎస్సై వి.మణికుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- 28 వరకూ నిర్వహణ
- తుది దశకు ఏర్పాట్లు


భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారు

ఐ.పోలవరం: మురమళ్ల శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలను ఈ నెల 28వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. కోరినదే తడవుగా కోర్కెలు తీర్చే బోళాశంకరుడికి కైలాసంలో బ్రహ్మాది దేవతల ద్వారా ఆది దంపతుల సమక్షంలో వైశాఖ శుద్ధ పంచమి నాడు కల్యాణం జరిగిందని పురాణోక్తి. ఆ ప్రాతిపదికన ఆ స్వామికి పాంచాహ్నిక దీక్షతో శైవాగమ శాస్త్రం ప్రకారం ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆదిశైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యనమండ్ర సత్య సీతారామశర్మ ఆధ్వర్యాన ఆలయ అర్చకుల పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే ఆలయ ఆవరణలో యాగశాల, చలువ పందిళ్లు, విద్యుద్దీపాలంకరణ తదితర పనులు పూర్తయ్యాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు.

ఉత్సవాలు జరగనున్నాయిలా..

- 24న గణపతి పూజ, పంచాగవ్యారాధన, దీక్షధారణ, అభిషేకాలు, అమ్మవారిని, స్వామివారిని వధూవరులను చేయడం, ధ్వజారోహణ, సాయంత్రం భద్రపీఠంపై గ్రామోత్సవం, అనంతరం కల్యాణోత్సవం.
- 25న లక్ష్మీ గణపతి హోమం, ప్రధాన కలశారాధన, వాస్తుపూజ, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు, ద్వాదశ ప్రదక్షిణగా ఆలయ ప్రదక్షిణ.
- 26న పంచవింశతి కలశ స్థాపన పూర్వక అభిషేకం, సరస్వతీ హోమం, రుద్రహోమం, సాయంత్రం సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవం.
- 27న గవ్యాంతం, చండీహోమం, కళాహోమాలు, సాయంత్రం నంది వాహనంపై గ్రామోత్సవం.
- 28న పూర్ణాహుతి, వసంతోత్సవం, వృద్ధ గౌతమీ గోదావరిలో త్రిశూల స్నానం, స్వామి, అమ్మవార్లకు రథంపై ఊరేగింపు, పుష్పోత్సవం, పవళింపు సేవ.

గోదావరిలో స్నానానికి దిగి బాలిక మృతి


ఉషశ్రీ మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

కొవ్వూరు: పట్టణ శివారున ఉన్న దండగుండ రేవుల వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగిన ఓ బాలిక నీట మునిగి మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని రాజీవ్ కాలనీకి చెందిన గుత్తుల ఉషశ్రీ (15), చుట్టుపక్కల స్నేహితులు కలసి శనివారం సాయంత్రం గోదావరిలో స్నానానికి వెళ్లారు. ఈ క్రమంలో ఉషశ్రీ ప్రమాదవశాత్తూ నదిలో మునిగి, గల్లంతైంది. భయాందోళన చెందిన స్నేహితులు సమాచారం ఇవ్వడంతో స్థానిక జాలర్లు నదిలో వలలు వేసి గాలించగా, ఉషశ్రీ మృతదేహం లభ్యమైంది. ఆమె ఇటీవలే పదో తరగతి పరీక్షలు రాసింది. తల్లిదండ్రులిద్దరూ ఉపాధి నిమిత్తం మహారాష్ట్రలోని ఇందాపూర్ ప్రాంతంలో చేపల వేటకు వెళ్లారు. ఉషశ్రీ, ఆమె అక్క జయశ్రీ, సోదరుడు సూర్యనారాయణ ఇక్కడే తమ ఇంట్లోనే ఉంటూ చదువుకుంటున్నారు. జయశ్రీ డిగ్రీ, సోదరుడు ఎనిమిదో తరగతి చదువుతున్నారు. వీరి ఇంటి పక్కనే ఉంటున్న పెద్దనాన్న నాగరాజు పర్యవేక్షణలో ఉన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న ఉషశ్రీ మృతదేహాన్ని చూసిన బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బాలిక మృతి విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. మహారాష్ట్రలోని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఉషశ్రీ మృతిపై తమకు ఇంకా ఎటువంటి ఫిర్యాదూ రాలేదని పోలీసులు తెలిపారు.

సఖినేటిపల్లికి ఉత్తమ పంచాయతీ అవార్డు

సఖినేటిపల్లి: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో ఉత్తమ పాలనా విభాగంలో సఖినేటిపల్లి పంచాయతీకి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు దక్కింది. ఈ మేరకు ఈఓ పీఆర్‌డీ నుంచి శనివారం సమాచారం అందిందని సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు తెలిపారు. ఈ అవార్డు తీసుకోవడానికి విజయవాడలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి సోమవారం వెళ్తున్నామని చెప్పారు. కాగా, ఉత్తమ క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీగా కాకినాడ జిల్లా కోటనందూరు మండలం బిళ్లనందూరు, వుమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడు పంచాయతీ నిలిచాయి.

గంగా పుష్కర యాత్రికులకు కాశీలో ఉచిత భోజనం

రాజమహేంద్రవరం రూరల్: గంగా నది పుష్కరాల సందర్భంగా వారణాసి వెళ్లే ఉభయ తెలుగు రాష్ట్రాల యాత్రికులకు అక్కడి శ్రీ వాసవీ గంగా గోదావరి నిత్యాన్న సేవా సంఘ్ ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తోంది. ఈ మేరకు సంఘ్ అధ్యక్షుడు మన్యం బాబ్జీ సారథ్యాన విస్తృత ఏర్పాట్లు చేశారు. వారణాసి మదన్‌పురా జేకే బ్యాంకు పక్క వీధిలోని జంగం బాడీమఠ్‌లో ఉన్న శ్రీ వాసవీ గంగా గోదావరి నిత్యాన్న సేవా సంఘ్‌లో ప్రతి రోజూ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఉచిత భోజనం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకూ అల్పాహారం అందిస్తామని బాబ్జీ తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్



AUTOMOBILES
■ ప్రముఖ ద్విచక్ర కంపెనీ యొక్క మోటర్ సైకిల్ 2021 & 2022 సం॥ బ్రాండ్ న్యూ వెహికల్స్ ఆకర్షణీయ డిస్కౌంట్ గలదు. V.Raja Purushotham, Amalapuram. ✆: 92466 35123 [R-1188239]



TUTION
■ MS TUTORIALS : Summer Camp age group : 9 to 16 yrs. Prakasham Nagar, Near Round Park, RJY. ✆ : 94924 55466, 6281778534 [R-5807]

ONE SITTING
■ టెన్త్, ఇంటర్ వన్‌సిట్టింగ్ (రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిల్ అయినవారు కట్టుకొనే అవకాశం) డిగ్రీ, పీజీ, (సైన్స్ & ఆర్ట్స్) MBA, B.Li.Sc, M.Li.sc, ఎగ్జామ్స్ అన్నీ మా విద్యాసంస్థల్లో జరుగును. 100% పాస్, మా ఆఫీస్ & కాలేజీ కాకినాడ దగ్గరలో గల గొల్లలపాలెం, కాకతీయ విద్యా సంస్థలు. 2023 - 2024 అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 98495 82043, ఆత్రేయపురం ఫోన్: 83414 82043, రాజమండ్రి ఫోన్: 99494 82757 [V-1828]



కొబ్బరి తోట అమ్మకము
■ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలంలో, కే.జగన్నాధపురం గ్రామము నందు 20 ఎకరముల కొబ్బరి తోట అమ్మబడును. వివరములకు : 9030546050. [C-784786]

మామిడి తోట అమ్మకం
■ కత్తిపూడి మెయిన్ రోడ్డుకి చేర్చి ఉన్న 15 ఎకరాల మామిడి తోట అమ్మకమునకు కలదు. ఫోన్ : 99490 10829 [V-1818]

రొయ్యల చెరువు అమ్మకం
■ కాకినాడ వద్ద కరప సమీపంలో అరట్లకట్ట గ్రామంలో రోడ్డు పాయింట్‌లో మెయిన్‌రోడ్డుకి చేర్చి ఉన్న 7.1/2 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకమునకు కలదు. ఫోన్: 99490 10829 [V-1817]

GODOWN FOR SALE
■ కాకినాడ, వాకలపూడి సినిమాహాలు దగ్గరలో 30 సెంట్లు సుమారు (1450 చ॥గ॥లు) స్థలంలో 8,000 చ॥అ॥ కాంక్రీటు ఫ్లోరింగ్‌తో గొడౌన్ మొత్తం (లేదా) విడిగా అమ్మకం. 2000 చ॥అ॥లు X 4 భాగాలుగా ఒక్కొక్క భాగం 360 చ॥గ॥/2000 చ॥అ॥ సుమారు అద్దె 40,000/- రెంట్ నెలకు వస్తుంది. ✆ : 99493 43008 [R-16]

FLAT FOR SALE
■ 2BHK నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ రాజమండ్రి దానవాయిపేట నందు అమ్మకానికి ఉన్నది. ఫోన్ : 8886479666 [HA-00491]
■ నిడదవోలు ABS టౌన్ హాల్ దగ్గర, అబ్రహం పొండ్రి వీధి & సంతమార్కెట్ మొదటి వీధిలో కొత్తగా నిర్మిస్తున్న SNJ Delight అపార్ట్‌మెంట్‌లో 2 BHK & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకము. ✆ : 92466 56748 [R-5785]



LAND FOR SALE
■ అన్నవరంకు 7 కి.మీ. దూరంలో 30 ఎకరాలు, 3 సంవత్సరాల పామోయిల్ తోట, 4 బోర్లు, రోడ్ పాయింట్స్‌తో అమ్మకమునకు కలదు. ఫోన్ : 99490 10829 [V-1816]

■ తూ.గో. జిల్లా, సఖినేటిపల్లి మండలం, మోరిపాడు గ్రామం నందు రోడ్డుకి ఆనుకొని ఉన్న 54 సెంట్ల భూమిలో ఇల్లు మరియు చెరువు అమ్మబడును. ఫోన్ : 9440100538 [HA-057]

PLOT FOR SALE
■ రాజమండ్రి ఎయిర్‌పోర్టు దగ్గర లే-అవుట్‌లో 100 గజములు సైట్లు 3200/-లకే. Cont: 9515382999. [C-784792]
■ కాకినాడ మాధవపట్నం నందు 233 చ.గ. దక్షిణ ముఖం స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 9440180315 [HA-00488]
■ రాజమండ్రి, శ్యామల నగర్, ఓంకార్ స్ట్రీట్‌లో 200 చ.గజాలు. North Facing ప్లాట్ క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 9370600475 [HA-10730]
■ కాకినాడ మధురానగర్ గోకులం దగ్గరలో 180 E నడకుదురు పెట్రోల్ బంకు ఎదురు రోడ్డులో DTCP లేఔట్ 205 W చదిగ గుడాలసత్రం 123 N సైట్స్ అమ్మబడును. 9848532848. [C-784798]
■ కాకినాడ న్యూ సైగలపాడు రాజేంద్ర నగర్ దుర్గమ్మ టెంపుల్ వెనుకాల వీధి శ్రీ కృష్ణా సాయి అపార్ట్‌మెంట్ వెనుకల E/F ఫ్లాట్ 242sq. yrds అమ్మకం Ph: 9491228186, 6302322138. [C-1161202]

TO-LET
■ రాజమండ్రి తాడితోట వద్ద E/F (30x45) 1500 Sft. - 1st Floor, & 1500 Sft. 2nd Floor బిల్డింగ్ బ్యాంక్స్, ఆఫీస్, షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ : 95736 79477, 99895 66967 [R-5808]



గ్రౌండింగ్ వర్క్స్
■ శ్లాబ్‌లు, వాటర్ ట్యాంకులు, బాత్‌రూమ్ లీకేజీలను కెమికల్స్‌తో 100%తో గ్రౌండింగ్ చేయబడును. ఎం.సత్తిబాబు, ఎం.ఎస్.గ్రౌండింగ్ వర్క్స్, డైరీ ఫారం సెంటర్, కాకినాడ. ✆ : 83748 47738 [R-1746]

BUSINESS OFFER



■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంచైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

■ అన్ని ఏరియాలలో ప్రముఖ ఇన్సూరెన్స్ ఫ్రాంచైజస్ కోసం సంప్రదించండి, ఆకర్షణీయమైన 4 రకాల ఆదాయం స్త్రీ/పు ఇంటి దగ్గర నుండి చేసుకొనే అవకాశం. సంప్ర: 9398566500. [C-784776]

BEAUTY CARE



■ శ్రీ రమ్య బ్యూటీ క్లినిక్. అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్స్, హెయిర్ డ్రా, ఒమెగా, అరోమా, ఒబెసిటీ, బి.బి.గ్లో, పర్మినెంట్ మేకప్, అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్స్, ట్రైనింగ్ & ట్రీట్‌మెంట్స్ కలవు. Cell: 98489 14534 [R-5752]



■ ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ (బాయ్స్)- 10 కావలెను. Fixed Salary + Daily Allowance. రాజమండ్రి. ✆ : 93191 95591 [R-4621]
■ కాకినాడలో శారీస్ షోరూమ్‌లో సేల్స్ చేయుటకు 1 నుండి 3 సం॥లు అనుభవం కల్గిన 25 నుండి 35 సం॥లు మధ్యగల యువతీ యువకులు కావలెను.Contact -✆ : 94414 63315 [R-11]
■ కాకినాడ నందు గల ప్రముఖ Retail Store లో Multiple Job Openings (M/F). అర్హత : 10th/Inter/Diploma/Degree. ✆ : 91333 27091 [R-21]
■ Wanted Teacher : Nursery to 2nd Std. Qua : Degree, Freshers too, Interview : 10 AM to 3 PM, Addr : B.H.M.School, Prakash Nagar, RJY. ✆ : 95055 23123 / 89857 27327 [R-5805]
■ రాజమండ్రిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు కార్‌డ్రైవర్ జీతం : 15000 + ఇన్సెంటివ్ + టి.ఎ.+డి.ఎ. మరియు రికవరీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ : 83282 89506 [R-5806]
■ కాకినాడలో మా ఇంట్లోనే ఉండి వంటపని చేయుటకు 35 నుండి 55 సం॥లు వయస్సు గల బాదర బందీ లేని స్త్రీ కావలెను. ✆ : 73968 44153 90638 51568 [R-20]
■ రాజమండ్రి KVR Swamy Road లో ఉన్న Jayantilal & Sons కిరాణాషాపు నందు పనిచేయుటకు స్త్రీ/పురుషులు హెల్పర్స్‌గా కావలెను. ✆ : 94413 92282. ఫోన్ : 0883-2468672 [R-1188085]
■ స్టేట్ బ్యాంక్ లైఫ్ రాజమండ్రిలో అడ్వైజర్ల నియామకం. అర్హత : 10th వయస్సు 30 అపైన. ఆసక్తి గల అభ్యర్థుల సంప్ర॥ రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, పోస్టల్ మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు ప్రాధాన్యత. ✆ : 94905 94545 [R-932]
■ భారతదేశపు "No.1" ఇన్సూరెన్స్ కంపెనీ నందు కాకినాడలో పనిచేయుటకు Managers (M/F) కావలెను. వ.30-60, Qly. ఇంటర్/డిగ్రీ, Retd., Govt., పోస్టల్, బ్యాంక్ ఉద్యోగులకు ప్రాముఖ్యత. ✆ : 92466 00234 [R-10]
■ కాకినాడ, సర్పవరం జం॥ షాపు/ఆఫీస్‌లో చేయుటకు M/F క్లర్క్/ గుమస్తాలు మరియు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో చేయుటకు చెఫ్ (వంటవారు) ఆటో/కారు డ్రైవర్స్ కావలెను. ✆ : 99493 43008 [R-17]
■ అర్హత గల వెల్డర్స్, కట్టర్, గ్రైండర్, రిగ్గర్ మరియు హెల్పర్స్ కొచ్చిన్‌లో పనిచేయుటకు కావలెను. మంచి వేతనం, ఉచిత భోజనం+వసతి కలదు. సంప్రదించండి. ఫోన్ : 85008 00542 [HA-62]
■ Wanted Dip. ECE,ITI Electronics, Fitters & Welders for reputed Electronics & Engg. Industries at Hyderabad. Ph: 9000950038, 9625064269. [HA-29378]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785869]
■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]
■ రాజమండ్రిలో ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ ONROLL SALES MANAGERS కావలెను. స్త్రీ/పు వయస్సు 35 పైన, ఫిక్స్‌డ్‌శాలరి + ఇన్సెంటివ్స్, సంప్ర: 9346336007. [C-784775]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901 [HA-10733]
■ హైదరాబాద్‌లో 24గంటలు ఇంట్లో ఉంటు ఇంటిపని లేదా బేబికేర్ చేయుటకు ఏ బాదర బంది లేని 50సం॥ లోపు మహిళలు కావలెను. జీ. 18,000/- డైరెక్టు జాబ్.9059500749 [H-781653]
■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ 24 గం॥లు వృద్ధులను పేషెంట్‌ను, పిల్లలను చూసుకోవడానికి ఇంటి/వంట పనికి ఆడ/మగ వారు కావలెను. జీ. 16,000/- ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్ : 8985115277, 8520921099 [H-796894]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995374999 [HA-84]
■ శ్రీ సాయిరాం హోంకేర్ హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ఇంటిపని, వంటపని, వృద్ధులను, చిన్నపిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. జీతం:18000/-, భోజనం+వసతి. ఫోన్ : 9868001826, 9868001827 [H-781412]
■ హైదా కాలేజీలో పని చేయుటకు Tele Callers, Student Counsellors కావలెను. జీతం: 10000-15000. వివరాలకు ఫోన్: 7382315999, 7382456539 [HA-700]
■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 9030777509, 8077030288 [HA-1436]
■ కొంతమూరులో గల యోగా ఆరోగ్య కేంద్రం నందు హిందీ, ఇంగ్లీష్, బాగా తెలిసిన మహిళ టెలికాలర్స్ మరియు అకౌంటెంట్ జూనియర్ (మహిళ), మరియు మార్కెటింగ్ కొరకు ఫీల్డ్ స్టాఫ్ (మహిళలు) కావలెను. ఆకర్షణీయమైన జీతము కలదు. ✆ : 89858 46009 రాజమండ్రి. [R-5802]
■ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్‌కు ప్రతీ మండలం & పంచాయతీలో ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు : 25 to 60 సం॥లు, అర్హత: 10th to డిగ్రీ, హౌస్‌వైఫ్స్, రిటైర్డ్ టీచర్స్, ఏజెంట్స్, RMP డాక్టర్స్, అన్ని రంగాల వారు సంప్ర॥ ✆ : 99488 11272 [R-12]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ.: 400/-
అదనపు లైనుకు రూ.: 90/-
GST 5% Extra
రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 9010111140, 9010967896, పిఠాపురం - 9951602838,
తుని - 9010967896, జగ్గంపేట - 9849716488, యానాం - 9010111140,
అమలాపురం - 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్: 9951602941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 9951602936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010